సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ఎస్ మార్గ్ .బి ., ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

సెప్టెంబర్ 29, 2020

## వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ లిమిట్స్ మరియు ఓవర్-డ్రాఫ్ట్ నిబంధనల మధ్యంతర సడలింపు పొడిగింపు

COVID-19 కట్టడి మరియు ఉపశమన చర్యలను చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వాలకు చేయూతనివ్వడం ఇంకా వారి మార్కెట్ ఋణాల ప్రణాళిక కు వీలు కల్పించే ఉద్దేశంతో, రాష్ట్రాల/కేంద్రీయ ప్రాంతాల WMA లిమిట్స్ ను మార్చి 31, 2020 నాటి వాటి స్థాయి మీద 60 శాతం పెంపుదలను ఆర్బీఐ ఏప్రిల్ 17, 2020 నాటి పత్రికా ప్రకటన ద్వారా ప్రకటించింది.

అంతేగాకుండా, రాష్ట్ర ప్రభుత్వాలకు వారి నగదు సరణిలో ఒడుదుడుకులను తట్టుకునే సౌలభ్యం అందించడానికి, ఓవర్డ్రాఫ్ట్ (OD) నిబంధనలు ఏప్రిల్ 7, 2020 నుండి సడలించబడి అమల్లోకి వచ్చాయి; వీటి ప్రకారం (అ) రాష్ట్రాల / కేంద్రీయ ప్రాంతాలు ఎన్ని రోజులు ఒకేతూరులో ఓవర్డ్రాఫ్ట్ క్రింద ఉండవచ్చో ఆ సంఖ్యను 14 పనిదినాల నుండి 21 పనిదినాల వరకు; మరియు (ఆ) త్రైమాసికంలో ఒక రాష్ట్రం గాని/ కేంద్రీయ ప్రాంతం గాని ఓవర్డ్రాఫ్లో ఉండగల రోజుల సంఖ్యను 36 పనిదినాల నుండి 50 పనిదినాల వరకు పెంచాలని నిర్ణయించబడింది.

ఈ సడలింపులు రెండూ సెప్టెంబర్ 30, 2020 వరకు లభ్యమౌతాయి.

సమీక్షానంతరం, పైన ఉటంకించిన ఏప్రిల్ 17, 2020 మరియు ఏప్రిల్ 07, 2020 నాటి వరుసగా రాష్ట్రాల/కేంద్రీయ ప్రాంతాల WMA లిమిట్ ను మరియు ఓవర్‌డ్రాఫ్ట్ (OD) నిబంధనల సడలింపును మరో 6 మాసాల పాటు మార్చి 31, 2021 వరకు పొడిగించాలని నిర్ణయించబడింది.

మిగతా అన్ని నిబంధనలలో ఎటువంటి మార్పులేదు.

**(యోగేశ్ దయాళ్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2020-2021/405**